01ATP19F_01ATP19F.qxd 19-09-2024 PM 11:26 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో
గళం విప్పిన ప్రజాప్రతినిధులు

- స్పందించిన మంత్రి పయ్యావుల కేశవ్
- గైర్హాజరైన సత్యసాయి జిల్లా ఎమ్మెల్యేలు

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం గురువారం స్థానిక రెవెన్యూ భవనంలో ఆసక్తికరంగా సాగింది. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్‌యాదవ్, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఎల్‌సి సాగునీటికి సంబంధించి చర్చించారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం విషయం చర్చించలేదు. ఈ సమావేశానికి శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించిన మంత్రి సత్యకుమార్‌యాదవ్ హాజరైనప్పటికి ఆ జిల్లా ఎమ్మెల్యేలు ఎవరూ హాజరు కాలేదు. సమావేశానికి ఆహ్వానం లేనందుకే హాజరు కాలేదని చెబుతున్నారు. కారణాలు ఏమైనా అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ పలు సందర్భాల్లో అధికారులకు చివాట్లు పెట్టారు. జిల్లా ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలకు సంబంధించి పలు సమస్యలను లేవనెత్తారు.

చివరి ఆయకట్టు భూములకు నీరు ఇవ్వాలి - ఎంఎల్‌సి శివరామిరెడ్డి

ఎంఎల్‌సి శివరామిరెడ్డి మాట్లాడుతూ చివరి ఆయకట్టు భూములకు నీరు ఇవ్వాలని కోరారు. గత ఏడాది రైతులు మిరప పంట సాగు చేసి నష్టపోయారని, మళ్లీ వర్షంనవల్ల రెండవసారి నష్టపోయారని, ఎట్టి పరిస్థితుల్లో చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలన్నారు. కాలువ ఆధునీకరణ పనులు చేయాలని, కరకముక్కల వద్ద నీటిని విడుదల చేస్తే లీకవుతోందని అరికట్టాలన్నారు. పిఎబిఆర్‌లో 10 టిఎంసిల నీటి నిలువ సామర్థ్యం వుందని 5,6 టిఎంసిల కన్నా ఎక్కువ నీరు నిల్వ వుండడం లేదని పూర్తిస్థాయిలో నీరు నిల్వ వుండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

హెచ్‌ఎల్‌సి ద్వారా నీరు వదలండి - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం రైతులకు నీరు ఇవ్వాలని కోరారు. తుంగభద్ర నుండి నీటిని కేటాయించాలని హెచ్‌ఎల్‌సి నుండి నీరు ఇవ్వలేని పక్షంలో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా నీటిని ఇచ్చేందుకు అవకాశం వుందని, నీటిని ఇచ్చేలా చూడాలన్నారు. గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ పనులు చేపట్టాలని, ఆలూరు బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఇవ్వాలన్నారు.

హెచ్‌ఎల్‌సి ఆధునీకరణ పనులు చేపట్టాలి - రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ తమ నియోజకవర్గానికి కేటాయించిన నీటి కన్నా తక్కువగా వాడుతున్నామని ముందుగా నీరు వదలడం వల్ల పంటలు పెట్టుకున్నారన్నారు. తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకపోయిందని, గేట్లకు 45 ఏళ్ల వయసు వుంటుందని, 70 ఏళ్లుగా గేట్లను వాడుతున్నామని మెయింటెనెన్స్ లేక మరే ఇతర కారణాలతో గేట్ల సాంకేతికతను తెలుసుకోవడానికి ఈ ఐఎబి మీటింగ్‌లో ఒక కమిటీని ఏర్పాటు మిగతా 3 లో...

అనంతపురం సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు కియా వితరణ రూ.5 కోట్ల వైద్య సామాగ్రిని ప్రారంభోత్సవ కార్యక్రమ దృశ్యాలు

సాగునీటి అధికారులు ఎప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- సాగునీటి కాలవలపై తిరగాలి ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం
- రైతుల మేళ్లే మా ప్రభుత్వ లక్ష్యం - రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశం..

మాట్లాడుతున్న మంత్రి పాయ్యావుల కేశవ్, చిత్రంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర ఎమ్మెల్యేలు

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ప్రత్యేకంగా ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి (ఐఏబి) సూమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మిగతా 2 లో...

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

ఆఫీసుల్లో పెద్దగా పని లేదు. అందరూ ఫీల్డ్‌కి వెళ్లండి. బాధ్యతలను ఫిక్స్ చేసుకొని సాగునీటి కాలువలపై తరచూ తిరుగుతూ రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోండి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచెప్పిన విధంగా జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి, ప్రతి చెరువుకి నీరు ఇవ్వాలి, ఇందుకోసం అధికారులు బాధ్యతగా, జవాబు దారీతనంతో పని చేయాలని

సాగునీటి సలహా మండలి సమావేశంలో పోస్టర్లను విడుదలచేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

మంత్రిపయ్యావుల కేశవ్‌తో భేటీ అయిన సిపిఎం నేతలు

మంత్రి పయ్యావుల కేశవ్‌కి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

సాగునీటి సలహా మండలి సమావేశాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా సిపిఎం నేతలు రాంభూపాల్, నల్లప్ప, వి.శివారెడ్డి తదితరులు మంత్రి పయ్యావుల కేశశను గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి సాగు నీటి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మంత్రి దృష్టికి రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సిపిఎం నేత రాంభూపాల్ వివరించారు. మంత్రికిచ్చిన వినతిపత్రంలో గతంలో జేపి గోస్ కమిషన్, స్వామినాథన్ ఫౌండేషన్ తదితర కమిటీలు ఇచ్చిన సిఫార్సుల ప్రకారం ఉమ్మడి అనంత పురం జిల్లాలో కరువు పోగొట్టేందుకు సాగునీటి ప్రాజెక్టులు చేపట్టాలని, నది జలాలను మళ్లించాలని విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర ఎగువ కాలువను ఆధు నీకరించాలని, ఏ బేర్ రిజర్వాయర్‌లో ఎక్కువ నీటిని నిలువ చేసే విధంగా అవసరమైన భూ సేకరణ చేయాలని, బొమ్మనహాళ్ మండలంలో ఉంతకల్లు రిజర్వాయర్ చేపట్టాలని, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువల నిర్మాణా లను పూర్తి చేయాలని సిపిఎం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా పలు సూచనలను,సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

రాష్ట్రానికి కేంద్ర పథకాలు తీసుకొచ్చేందుకు బాధ్యత తీసుకుంటా

- రైతులను ఆదుకోవడంలో ఉపేక్ష, ఉదాసీనత ఉండరాదు - రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడి

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధులు విషయంలో తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఫాలో అప్ చేస్తానని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూమరోవైపు అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు ందని ఆయన వెల్లడించారు. గురువారం స్థానిక రెవెన్యూ భవన్‌లో జరిగిన అనంతపురం జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రైతులను ఆదుకోవడంలో ఉపేక్ష, ఉదాసీనత ఉండరాదని అధికారులకుప్రత్యేకంగావిజ్ఞప్తిచేశారు. హెచ్‌ఎల్‌సి, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కింద నీటినిర్వహణ, కాలువలు, డా్యంల సామర్థ్యం, అన్నింటిపై అవగాహన కల్పించుకుని నీటిని సద్వినియోగం చేసుకోవాలని, చివరి ఆయకట్టువరకు నీరుచేర్చాలన్నారు. రైతుల ను ఆదుకోవాలన్న అవసరం ప్రభుత్వంపై ఉంద ని, చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వం తమదని, అధికారులంతా ఉద్యోగ ధర్మవరం నిర్వహించాలన్నారు. పీఏబీఆర్ నుంచి ధర్మవరంకి నీరు తీసుకెళ్లేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ఏ రకంగా లబ్ది పొంద వచ్చు అనేదానిపై సంబంధిత అధికారులు ప్రతిపా దనలు తయారు చేయాలని, సంబంధిత కేంద్ర మంత్రులతో మాట్లాడి ప్రత్యేక నిధులు జిల్లాకు తెచ్చేందుకు తాము బాధ్యత తీసుకునేందు కు సిద్ధంగాఉన్నామన్నారు. రాష్ట్రస్థాయిలో ఇందు కు సంబంధించి నివేదికస్తామనని మంత్రి పయ్యా వుల కేశవ్ ఈ సందర్భంగా స్పందించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అసాధ్యం అనుకున్న పనిని సాధ్యమని భావించి తుంగభద్ర డ్యాంగేటును బిగించినతీరుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆర్థిక, నీటి పారుదల శాఖ మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

సాగునీటి సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ఇబ్బందులు లేకుండా నీటి సరఫరాకు చర్యలు : ఐఏబి చైర్ పర్సన్ డాక్టర్ వినోద్‌కుమార్

ఈ సందర్భంగా ఐఏబి చైర్ పర్సన్ జిల్లాకలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో వర్షాలు భాగా కురవ డం వల్ల తుంగభద్ర జలాశయం పర్యవేక్షక ఇంజ నీర్లస్థాయి ప్రథమ సమీక్షసమావేశం 2024- 25వ ఏడాదికిగాను జూన్6వతేదిన నిర్వహించడం జరిగిందని, తుంగభద్ర ప్రాజెక్టు యొక్క నీటి లభ్యత అనుసరించి వివిధ కాలువలకు నీటి కేటాయింపులు, విడుదల ప్రణాళిక నిర్ణయించడం జరిగిందని, అందులో రమారమి, 172 టీఎంసీల నీటి లభ్యత జరిగితే, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 53.953 టీఎంసీల నీటి కేటాయింపులు జరిగాయన్నారు. అందులో హెచ్‌ఎల్‌సి సిస్టంకు 26.368 టీఎంసీలు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలోని కణేకల్ ట్యాంకులో 0.2 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, పిఏబిఆర్‌లో 2.124 టీఎంసీలు నీరు ఉండగా, ఎంపిఆర్‌లో 1.546 టీఎంసీల నీరు ఉందన్నారు. మంచి వర్షాలు రాకతో చాగల్లులో 0.6 టీఎంసీల నీరు నిలువ ఉండదన్నారు. మనకు రావాల్సిన 17 టీఎంసీల నీరు షెడ్యూల్ ప్రకారం ఉండడం, కర్ణాటకలో వర్షపాతం బాగుండడం వల్ల మనకు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన పరిస్థితి ఇప్పుడులేదన్నారు. తుంగభద్ర డ్యాంగేటు కొట్టుకు పోవడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు వెంటనే అందరిని అప్రమత్తం చేశారన్నారు. ఇతర సాగునీటి సలహా మండలి సమావేశంలో ఉన్న నీటిని వాటర్ మేనేజ్‌మెంట్, నీటి పంపిణీ, ఎస్‌ఓపిని పాటించడం, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే వాటిపై చర్చించడం, వాటినిపరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇబ్బందులులేకుండా నీటిసరఫరా చేసేందుకుచర్యలుతీసుకోవడం జరిగుతుందన్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో
ప్రతి చెరువుకు నీరు ఇవ్వండి

- మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీపిఐ నేతల వినతి

పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తదితర నాయకులు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ఒకపక్క వరదలు వచ్చి పంటలన్నీ నేలమట్ట మవుతుంటే ఇక్కడ మాత్రం వర్షాలు లేక సాగునీరు, తాగునీరుకి ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూ గర్భజలాలు ఇంకిపోతున్నాయి. తాగునీరుకు సైతం ఇబ్బందులు పడుతూ ట్రాక్టర్ల ద్వారా నీరు అందిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఎగువ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల తుంగ భద్ర డ్యాం లోను శ్రీశైలం డ్యామ్‌లోనుపూర్తిస్థాయి లోనీరు నిండినాయి. తుం గభద్ర, శ్రీశైలం నుంచి అత్యధికంగా ఈ సంవత్సరం వందలాది టిఎంసీలు నీరు సముద్రంలోకి పోవడం జరిగిందన్నారు. అందుకోసమే రా ష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి హెచ్‌ఎల్‌సిని ఆధునికరణ చేసి హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి జిల్లా హెచ్‌ఎల్‌సి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘంజిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు టి.నారాయణస్వామి, బండిరామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శిలు లలితమ్మ, ఎం.రమేష్,కౌలు రైతు సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, రాప్తాడు నియోజకవర్గం నాయకులు రాకెట్ల రాము, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడం జగన్‌మోహన్‌రెడ్డికి ఇష్టం లేదు..!

- అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవంలో మంత్రి సత్యకుమార్ యాదవ్

క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పక్కన పరిటాల శ్రీరామ్

ధర్మవరం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పేద ప్రజల ఆకలి తీర్చడానికే డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్‌ని ప్రారంభించడం జరిగిందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యా దవ్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో,ఎల్‌పి సర్కిల్ అండర్ బ్రిడ్జి వద్దనిర్మించిన అన్న క్యాంటీన్లలో డొక్కా సీతమ్మ అన్నక్యాంటీన్‌ప్రారంభించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వైఎస్‌ఆర్ ప్రభుత్వంలో మూతబడిన ఈ అన్నా క్యాంటీన్ తిరిగి పున: ప్రారంభించడం సంతోషించ దగ్గ విషయమని, పేదప్రజలకు ఇది ఒక వరంగా మారిందని తెలిపారు. కేవలం ఐదు రూపాయలకే టిఫిన్, రెండు పూటల భోజనాన్ని అందించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే రెండు వందలకు పైగా డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని, వందల సంఖ్యలో పేద ప్రజలు తమ ఆకలిని తీర్చు కోవడం జరుగుతుందని తెలిపారు. సుచి, శుభ్రత రుచి కలిగిన నాణ్యమైన భోజనాన్ని అందించడం కూడా జరుగుతోందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రికి, ఉప ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, బిజెపి నాయకులు హరీష్, జింక రామాంజినేయులు, జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, అంబటి సతీష్, టిడిపి నాయకులు పరిసే సుధాకర్, జగ్గ సాకే ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న దృశ్యం

ఒకరికి జీవిత ఖైదు.. ఏడుగురికి చెరో 7 సంవత్సరాల జైలు శిక్ష

- ఈ 8 మంది నింధితులకు చెరో రూ.5వేలు జరిమానా - అప్పటి దర్యాప్తు అధికారి పిపి, సకాలంలో నింధితులను హాజరు పరిచి శిక్షలు పడేందుకు కృషిచేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్. - జీవిత ఖైదు, 7 సంవత్సరాల జైలు శిక్ష

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి

ఒకరికి జీవిత ఖైదు.. ఏడుగురికి చెరో 7 సంవత్సరాల జైలు శిక్ష, 8 మంది నింధితులకు చెరో రూ.5వేలు జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా అప్పటి దర్యాప్తు అధికారి పిపి, సకాలంలో నింధితులను హాజరు పరిచి శిక్షలు పడేందుకు కృషిచేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్. అభినందించారు. అనంతరం వివరాలను వెల్లడించారు. జీవత ఖైదు పడిన నింధితులు బసిరెడ్డి రమేష్‌రెడ్డి.. ఇతనికి జీవిత ఖైదు, కె.సూర్యనారాయణరెడ్డి, ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష రూ.5వేలు జరిమానా, ఎల్.సుదర్శన్‌రెడ్డి ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా, ఆర్.లక్ష్మి.. ఈమెకి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా, ఎం.నాగరాజు ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా, ఎం.చంద్రనాయుడు ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా, సి.హరినాథరెడ్డి ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, 5వేలు జరిమానా, ప్యాపిలి మురళీ ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా వీరందరికీ తెలికి, మామిళ్లవారిపల్లి, తుట్రపల్లి, అనంతపురం టౌన్, రామాపురం, నాగలూరు, మామిళ్లపల్లి, సూర్యదేవర నగర ప్రాంతాలు/గ్రామాలకు చెందిన వారు.

కేసు వివరాలు : అనంతపురం నగరం నీరుగంటి వీధికి చెందిన ఫిర్యాది భాగ్యలక్ష్మి తమ్ముడైన విజయ్ మోహన్‌లు సొంత పనిమీద 12.09.2015వ తేదీన పామిడి పట్టణానికి వెళ్లారు. ఈ నెల 8 మంది నింధితులు మూకుమ్మడిగా అక్క తమ్ముడులను కిడ్నాప్ చేసి బెదిరించి వారివారి బ్యాంకు అకౌంట్‌లోని ఉన్న రూ.47 లక్షల రూపాయలు మిగతా 3 లో...

పేదలకడుపుకు అన్నం పెట్టాలన్నదే మా లక్ష్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే ,కలెక్టర్

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పేదల కడుపుకు అన్నం అందాలని.. ఆరోజు ఎన్టీఆర్ తపించారని ఆ లక్ష్యానికి అనుగుణంగానే తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని ఆర్థిక శాఖ మంత్రిపయ్యావుల కేశవ్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంనగరంలో అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రి పయ్యావుల,జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరు కాగా పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఓల్డ్ టౌన్‌లోని గుత్తిరోడ్డులో అన్నాక్యాంటీన్ మొదట ప్రారంభించగా, అతర్వాత రైల్వేస్టేషన్ వద్ద ఒక అన్నక్యాంటీన్, బళ్లారి బైపాస్‌లో మరో క్యాంటీన్‌ప్రారంభించారు. క్యాంటీన్‌లో చిన్నారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బోజనం తినిపించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మాట్లాడుతూ.. ఆ రోజు పేదలకు ఎన్టీఆర్ కూడు, గుడ్డ, గుడ్డ అందించాలని తపించారని, అందులో భాగంగానే 2014-19 సమయంలో చంద్రబాబు అన్న క్యాంటీన్లను తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, రాయల్‌మురళీ, టిడిపి రాష్ట్ర నాయకులు సుధాకర్‌నాయుడు, గంగారామ్, మిగతా 2 లో...

అన్నం వడ్డిస్తున్న దృశ్యం

కలెక్టర్ కార్యాలయం గోడలపై అక్కమ్మ ఆలయ చిత్రం.. అభివృద్ధి శూన్యం

కంబదూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

కలెక్టర్‌కార్యాలయం గోడలపై ఉన్న చిత్రం

అదొక పురాతన ఆలయం ఆ ఆలయ చిత్రాన్ని కలెక్టర్ కార్యాలంలోని గోడలపై అధికారులు ప్రదర్శించారు. ఆ కార్యాలయ గోడలపై ఆలయ చిత్రం కళగా కనబడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం

వాస్తవంగా ఉన్న ఆలయ దృశ్యాలు

ఆలయ అభివృద్ధి శూన్యమని పర్యాటకులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే.. కంబదూరు మండల కేంద్రంలోని పురాతన అక్కమ్మదేవి ఆలయానికి ప్రత్యేక చరిత్ర కలదు. ఆ ఆలయం నలుగురికి తెలిసే విధంగా పురావస్తు శాఖ అధికారులు ఒక డిజిటల్ ఫోటోను తయారు చేసి అక్కడ ఉంచారని వాస్తవంగా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. ఆలయ అభివృద్ధిని పట్టించుకోవాల్సిన పురావస్తు శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పర్యాటకులు మండి పడుతున్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అనే ఒక పేరుతో ఫోటోను ఏర్పాటు చేసి ప్రస్తుతం కంపచెట్ల నడుమ కళాహీనంగా ఉండటం గమనార్హం. ఆలయంలో కొందరు అల్లరి మూకలు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ ఆలయ పవిత్రతను దెబ్బతీస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. పలుమార్లు సమస్యను పురావస్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ మాత్రం ఫలితం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలోపల మధ్యం సీసాలు పడేయడంతో కళాహీనంగా తయారైంది. ఆలయానికి ప్రహారీగోడ కూడా పురావస్తు శాఖ అధికారులు ఏర్పాటు చేయకపోవడం ఇందుకు ప్రధాన కారణం అని భక్తులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో పరిరక్షించాలని పర్యాటకులు భక్తులు కోరుకుంటున్నారు.

తగ్గపర్తి గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

బెలుగుప్ప, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండల పరిధిలో ని తగ్గపర్తి గ్రామం లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం వైస్ ఎంపిపి పుష్ప వతి, ఈఆర్‌డిఓ మాధవరెడ్డి ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శుభ్రత, పరిశుభ్రత, క్లీనింగ్ లాంటివి పొదుపు సంఘాలకు చెందిన సభ్యులకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా దోమలను నివారించడానికి దోమ తెరలు వాడాలని మురికి నీటి ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు శుభ్రతను పాటిస్తే గ్రామం సైతం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ షేక్ సతి, మండల స్థాయి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా 3వ రోజు ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, ప్రగతి పదం యూత్ అసోషియేషన్ ఎస్ఆర్ ఎడ్యుకేషన్‌సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో యువతకి ఆత్మహత్య నివారణపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా.గరుగుబాలాజీ,రాష్ట్రపతిఅవార్డుగ్రహీత బిసాటిజీవన్‌కుమార్, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ డాక్టర్‌కె.శ్రీధర్, తదితరులు చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు ఉద్దేశించి డాక్టర్ బాలాజీ ప్రసంగిస్తూ నేటి యువతలో ఆత్మహత్యలపై అవగాహన లేకపోవడం చిన్నచిన్న కారణాలకే ఆత్మహత్యకి దారితీసేటువంటి కారణాలు మానసికఒత్తిడిని ఎదుర్కొనేటువంటి చర్యలు, యువత ఎలా ఎదుర్కోవాలి ఎలా ముందుకెళ్లాలి, మానసిక ఒత్తిడి నుంచి ఎలా బయటపడాలి అనేటువంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఓలు, డా.కె.శ్రీధర్, కె.రవిశంకర్, అధ్యాపకులు సౌకత్ అలీ, చాముండేశ్వరి, సుధాకర్, రాధాకృష్ణ, గురుమోహన్ ఎన్‌ఎస్‌ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి కార్యక్రమం

శెట్టూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

స్వచ్ఛతహీ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ అనంతపురం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని శెట్టూరు మండలం కంబాలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా కూడా ఉన్నటువంటి చెత్తను తొలగించడం, డ్రైనేజీ కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం అలాగే గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తప్ప మాజీ ఎంపిపి, లక్ష్మణ్ వెంకటేష్ పంచాయితీ సెక్రెటరీ భంశంకర్, ఎంఎల్‌హెచ్‌పి రాజేశ్వరి, నెహ్రూ యువకేంద్ర జాతీయ యువకార్యకర్త శ్రీధర్, ఆశావర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రాధాక్రిష్ణ, కార్తిక్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం సభ్యులు అందరూ ఈకేవైసి చేయించుకోవాలి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త,

మండంలోని భైరవానితిప్ప సహకార సంఘం సభ్యులుగావున్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని పిఐసి ఇన్‌ఛార్జ్ మారుతి తెలిపారు.సహకార సంఘంలో సభ్యత్వం పొందిన 6463 మంది రైతులు సభ్యత్వం పొందారని వీరందరు తమ ఆధార్‌కార్డు, రెషన్‌కార్డు, పట్టాదారుపాస్‌బుక్, 1బి,రెండు పాస్‌ఫోటోస్,ఫోన్‌నెంబర్‌తో సచివాలయం లోగాని పిఐసిలో పనివేళలలో వచ్చి ఈకేవైసి చేయించుకోవాలని తెలిపారు.

2023ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలి

అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే ఇవ్వాలి

వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దు

ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున.

2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం క్రింద రూ.20 వేలు ఇవ్వాలని, వ్యవసాయ పంపెసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దు అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపిల్లి గ్రామంలో ఉన్న సచివాలయంలో ఆయన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం. మల్లికార్జున మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికలలో హామీ ఇచ్చిందని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడంతో భారీ మెజార్టీతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కష్టాల నుడిగుండంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో గత సంతవ్సరం 2023 ఖరీఫ్, రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, సకాలంలో వర్షాలు రాక అతివృష్టి, అనావృష్టి వల్ల సాగుచేసిన వేరుశెనగ, పప్పుశెనగ, వమిరప, పత్తి, ఆముదం, జొన్న , కొర్ర, మొక్కజొన్న, సజ్జ, పొదడ్డుతిరుగుడు, మినుములు, పెసలు, ఆలసందులు, సోయాబీన్, ఉద్దులు, ఉలలు, తెల్లకుసుము, పండ్ల తోటలు ఇతర అనేక పంటలు పూర్తిగా నష్టపోయాయన్నారు. వమిరప పంటకు చివరోన్ల నీరఱు అందక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో అన్నదాతలు ఉన్నారన్నారు. 2023లో ఖరీఫ్‌లో 28 మండలాలను, రబీలో 14మండలాలను కరువు మండలాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయని, కేంద్ర కరువు బృందాలు జిల్లాలో పర్యటించినా కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదని, కావున రైతులను ఆదుకోవడానికి 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించి రైతుల ఖాతాలకు జమా చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయిందని, వ్యవసాయానికి పెట్టుబడుల కొరకు బ్యాంకులు, ఇతర ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ రైతులు, కౌలు రైతులు తిరగాల్సి వస్తున్నదని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ రూ.20వేలు పెట్టుబడి సాయం రైతులకు ఎంతోకొంత ఉపయోగపడుతుందన్నారు. కావున తక్షణమే పెట్టుబడి సాయం రూ.20వేలు రైతుల ఖాతాలోన్ల జమ చేయాలనని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్సైని సన్మానించిన కాలవ సనన్న...

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ఎస్సైని సన్మానిస్తున్న కాలవ సనన్న

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఈశ్వరయ్యని గురువారం సాయంకాలం తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలువ సన్నన్న మర్యాద పూర్వకంగా కలిసి శాలువా వేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 75వీరాపురం సర్పంచ్ బోయ నాగరాజు, గుమ్మఘట్ట సర్పంచ్ భర్త సదాశివ, రంగసముద్రం సర్పంచ్ శివకుమార్, సిరిగేదొడ్డి సర్పంచ్ శ్రీనివాసులు, మారేంపల్లి సర్పంచ్, బేలోడు సంజీవ, డీలర్ సత్యనారాయణ, బిటిపి టైలర్ రాజు, కేజిబివి స్కూల్ ఛైర్మెన్ పాలయ్య, కేపిదొడ్డి రాజు తదితరులు ఎస్సైని కలిసిన వారిలో ఉన్నారు.

ఘనంగా శతాధిక వృద్ధుడి జన్మదిన వేడుకలు

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



జన్మదినం జరుపుకొంటున్న దృశ్యం...

మండల పరిధిలోని బోయలపల్లి గ్రామంలో నల్లబోతుల హనుమంతప్ప అనే వృద్ధుడు వందేళ్ళు పూర్తి చేసుకోవడంతో వారి కుటుంబ సభ్యులు హనుమంతప్పకు ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమారులు, కుమార్తెలు, మనవళ్ళు, మునిమనవళ్ళు మూడుతరాల కుటుంబ సభ్యులతో జన్మదినాన్ని జరుపుకోవడం ఆ కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లి విరిసాయి. వృద్ధుడు హనుమంతప్ప మూడు తరాల కుటుంబ సభ్యుల ప్రేమానురాగాలు చూసి ఆనందబాష్పాలు రాల్చాడు.

విరాళం వితరణ

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ఆడిటోరియం నిర్మాణంకు విరాళం అందించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు నాయకుల బండి కిష్టప్ప రాయదుర్గం జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళం ఇచ్చారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి యూత్ నాయకులు హరీష్ కుమార్‌తో కలిసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేష్ ఇతర కమిటీ సభ్యులకు రూ.10,100లు విరాళం వితరణ చేశారు. జూనియర్ కళాశాల ఆవరణలో నూతన ఆడిటోరియం నిర్మాణం చేపట్టనున్నట్టు ఆ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధ్యాపకులు ఆడిటోరియం నిర్మాణం విషయమై వాల్మీకి సంఘం అధ్యక్షులకు వివరించడంతో ఆయన సుమఖత వ్యక్తం చేసి విరాళం అందచేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు అధ్యాపకులు, అభివృద్ధి కమిటీ సభ్యుల తో మాట్లాడుతూ ఆడిటోరియం విద్యార్థులతోపాటు, ఎన్నోకళా సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని మీ ఆలోచన అభినందనీయమని ఆయన తెలిపారు. మీరు తలపెట్టిన ఆడిటోరియం నిర్మాణంకు స్థానిక వ్యక్తిగా నా వంతు సహకారం అందించడం నాకు ఎంతో అనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

గుంతకల్లు డిఎస్‌పిగా ఏ.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న డిఎస్‌పి ఏ.శ్రీనివాస్

గుంతకల్లు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

గుంతకల్లు నూతన డిఎస్‌పిగా ఏ.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా కందుకూరులో పనిచేస్తున్న ఏ.శ్రీనివాస్ బదిలీపై ఇక్కడకు రాగా ఇక్కడ పనిచేస్తున్న డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డికి పోస్టింగ్ ఇవ్వలేదని సమాచారం. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా వుంచడం జరుగుతుందన్నా రు. ఈ సందర్భంగా డిఎస్‌పికి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బిజెవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హిందూపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినాన్ని పురస్కరించుకుని 15 రోజుల పాటు నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా గురువారం భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సేవాపక్వాడ్ జిల్లా ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడి జన్మదినం పురస్కరించుకుని బిజెవైఎం ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం ఇతరులకు ఎంతో ఉపయోగపడుతుందని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షించతగ్గ విషయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్‌రెడ్డి, రామాంజినేయులు, మహిళా మోర్చా నాయకురాలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు ఢీ కొని వ్యక్తికి గాయాలు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

గాయపడిన కళ్యాణ్

హిందూపురం ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని ఇందిరమ్మకాలనీలో గురువారం ప్రైవేటు బస్సు ఢీ కొన్న సంఘటనలో మనేసముద్రం గ్రామానికి చెందిన కళ్యాణ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. హిందూపురం నుండి పెనుకొండ వైపు వెళుతున్న బస్సు మనేసముద్రం నుండి మోటర్‌సైకిల్‌పై హిందూపురం వస్తున్న కళ్యాణ్‌ను ఢీ కొనడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే బాధితున్ని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు.

జెసిబి కిందపడి యువకుడు మృతి

మృతి చెందిన సంతోష్

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ మండలం నక్కలపల్లి గ్రామంలో గురువారం జెసిబితో కంపచెట్లు తొలగిస్తుండగా హెల్పర్ సంతోషికుమార్ (20) జెసిబి కింద పడి మృతి చెందాడు. జెసిబితో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు యువకుడు కిందపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై హిందూపురం అప్‌గ్రేడ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఆంజనేయులు తెలిపారు.

రైతులు ఈ నెల 23వతేదీలోపు ఈకెవైసి చేయించుకోవాలి

లేపాక్షి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలో ఖరీఫ్ 2024 పంటలకు సంబంధించి ఇప్పటి వరకు 9164 ఎకరాల్లో 5115 మంది రైతులు పంట నమోదు చేసుకున్నారని రబీ పంట నమోదు చేసుకున్న రైతులు ఈ నెల 23వతేదీలోపు పంట నమోదు ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా వరి పంటకు ఈ ఏడాది ఇన్సూరెన్స్ పంటల జాబితాలో వుందని వరి పంట వున్న రైతులు ఈ నెల 23లోపు నాట్లు వేసుకుని రైతు సేవా కేంద్రం సిబ్బందితో పంట నమోదు చేసుకుని ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. లేపాక్షి మండల రైతులు ఇంకా పంటను నమోదు చేసుకోని రైతులు తమ పంటలకు సంబంధించి రైతు సేవా కేంద్రం సహాయకులను సంప్రదించాలని ఎఒ తెలియచేశారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన లీగల్‌సెల్ నేత

గుత్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

నారా లోకేష్‌ను కలిసిన దృశ్యం

రాష్ట్ర విద్యాశాఖామంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గురువారం గుత్తికి చెందిన టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ ఎగ్జిక్యూటీవ్‌మెంబర్ ఫకృబాష మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యల గురించి వివరించారు. ఏపిపి, ఏజిటిలను వెంటనే నియమించాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని ఫకృబాష తెలిపారు.

రైతులకు ఉలవల పంపిణీ ప్రారంభించిన మండల కన్వీనర్

అమరాపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరావురం మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయఅధికారి మంజునాథ్ సమక్షంలో గురువారం మండల కన్వీనర్ గణేష్ రైతులకు ఉలవలను సబ్సిడీతో పంపిణీ చేశారు. వ్యవసాయ కార్యాలయంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికి ఉలవలను అందచేశారు. మండలానికి మొత్తం 400 క్వింటాళ్లు రాగా అన్ని సచివాలయాల పరిధిలోని రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు జయకుమార్, మాజీ ఎంపిపి రామిరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధికారప్రతినిధి దాదాపీర్, మండల టిడిపి అధికార ప్రతినిధి మారుతిప్రసాద్, అమరాపురం మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చన్నప్ప, మాజీ డీలర్ కృష్ణమూర్తి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకడుపుకు అన్నం పెట్టాలన్నదే మా లక్ష్యం..

ఎమ్మెల్యే దగ్గుపాటి

మొదటిపేజి తరువాయి... మాజీ మేయర్ మదమంచి స్వరూప, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర ఇశ డాక్టర్ పిఎం.లక్ష్మిప్రసాద్, జనసేన వీర మహిళ రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు దిష్ నాగరాజు,జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బిసి సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, మాజీ కార్పోరేటర్లు రంగాచారి, రాజారావు,కార్పోరేటర్ శ్రీలక్ష్మి, తెలుగుదేశంపార్టీ నాయకులు రాయల్ మధు, గోళ్ల సుధాకర్‌నాయుడు,తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ జడ్పి చైర్మన్ చమన్‌సాబ్ తనయుడు ఉమర్, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, సైఫుద్దీన్, కృష్ణం రఘు, తాటి మధు, జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

-మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మోక్కను అందించిన ఎస్పీ

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి మోక్కను అందిస్తున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతపురం నగరంలోని రాంనగర్ లోగల మంత్రి పయ్యావుల కేశవ్ నివాసానికి వెళ్లిన ఎస్పీ ఆయనకు మోక్కను అందించారు. అనంతరం జిల్లా శాంతిభద్రతలపై మంత్రి, ఎస్పీ కాసేపు చర్చించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవితం

- విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన ఎంపిడిఓ

ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ

గోరంట్ల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, ఎంఇఓ గోపాల్ ముఖ్యఅతి థులుగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వతేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల కొనసాగింపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుహాసిని నేతృత్వంలో పాఠశాల ఆవరణలో అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాల ముఖ్యఉద్దేశ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సాగునీటి అధికారులు ఎప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

మొదటిపేజి తరువాయి... జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్,జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి, ఇతర హెచ్‌ఎల్‌సి, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, మైనర్ ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలని, హెచ్‌ఎల్‌సి కెనాల్ చుట్టూ తిరగాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమన్నారు. నీరు అందుబాటులో ఉండి ఇవ్వకపోతే ఎలా అని క్షేత్రస్థాయి పరిశీలనలో ఎక్కడ విఫలం అవుతున్నామనేది చూసుకోవాలన్నారు. ఉదయం, సాయంత్రం అధికారులు అంతా కాలవలపై తిరగాలన్నారు. క్షేత్రస్థాయిలో జెఈలు 100 శాతం, డిఈలు 50 శాతం, ఈఈలు 25 శాతం,ఎస్‌ఈలు 10 శాతం క్షేత్రస్థాయిలో అధికారులంతా పర్యటించి పరిశీలన చేయాలని మంత్రి ఆదేశించారు. హెచ్‌ఎల్‌సి అధికారులతోపాటు మైనర్ ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు.

అవసరమైతే రెవెన్యూ అధికారులు కూడా వాడుకోవాలన్నారు. తాడిపత్రి, శింగనమల, నియో

విద్యాశాఖలో సహాయ సంచాలకుల అక్రమ పదోన్నతులు రద్దు చేయండి

- ఉన్నతాధికారుల అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోండి- డిఈఓ, డివైఇఓ, డైట్ ప్రిన్సిపాల్ పదోన్నతులపై జ్యూడిషనల్ విచారణ జరపాలి - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

విద్యాశృఖలో సహాయ సంచాలకుల అక్రమ పదోన్నతులు రద్దు చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు కరణం హరి కృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ని లేఖ ద్వారా కోరారు. గత ఐదు సంవత్సరాలుగా అసిస్టెంట్ డైరెక్టర్లు విద్యాశాఖలో అక్రమంగా రాజ్యమేలుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమా ండ్ చేశారు. డిఈఓ, డివైఇఓ, డైట్ ప్రిన్సిపాల్ పదోన్నతులపై జ్యూడిషియల్ విచారణఱ జరపాలని అభ్యర్థించారు. విద్యాశాఖలో సహాయ సంచాలకుల క్యాడర్ స్రె ంట్ 72 కాగా ప్రస్తుతం పని చేస్తున్నది రెట్టింపుగా ఉందన్నారు.

ఇది ఎలా సాధ్యమని ప్రశ్నిం చారు. జీవో ఎంఎస్ నెంబర్ 505, జిఓ ఎంఎస్ నెంబర్ 73ల ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ పోస్టులకు పదోన్నతిపై డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, లెక్చరర్ స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, డైట్ సీనియర్ లెక్చరర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ల నుంచి 12 పాయింట్ సైకిల్ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ సైకిల్‌లో రెండు పాయింట్లు మాత్రమే అసిస్టెంట్ డైరెక్టర్లకు కేటాయించబడ్డాయి. కానీ వన్‌టైం ఎగ్జమ్షన్, స్పెషల్ పర్మిషన్ అని కొత్త జీవోలు తెచ్చి సైకిల్‌లో అన్ని పోస్టు లను అసిస్టెంట్ డైరెక్టర్లకు పదోన్నతి కల్పించారు. ఉపాధ్యాయుల పదోన్న తుల అవకాశాలను కొల్గగొట్టారని ఆరోపించారు. ఏపిఐఎస్ 2017 నియ మాలు తుంగలోకి తొక్కి పడ్డాయని సోదాహరించారు. రాష్ట్రంలో 13 పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను, డివైఈఓ పోస్టులుగా మార ఇచ వాటిని అసిస్టెంట్ డైరెక్టర్లకు రిజర్వ్ చేయమని అడ్డగోలు ఆదేశాలు ఇచ్చారని తెలిపా రు. డైట్ ప్రిన్సిపాల్ పోస్టులు ఫీడర్ కేటగిరి అయిన సీనియర్ డైట్ లెక్చరర్లు పదోన్నతి అర్హులు, విద్యార్హత లేకపోయినా, ఫీడర్ క్యాటగిరి కాకపోయినా, విద్యానుభవం లేని అసిస్టెంట్ డైరెక్టర్లకు డైట్ ప్రిన్సిపాల్‌గా ఏడుగురికి పదోన్నతి కల్పించారని విశదీకరిం చారు. ఇది చట్ట విరుద్ధమన్నారు. ప్రధానో పాధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారులు సీనియర్ డైట్ లెక్చరర్లుగా పదోన్నతికి అర్హులైనప్పటికీ పరిగణ లోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుకు పూర్తి అదనపు బాధ్యతలు తీసుకునే హక్కు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఉన్నప్పటికీ నిరాకరించడం వివక్షాపూరి తమన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌లను డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల పోస్టులు పూర్త అదనపు బాధ్యతలు అప్పగించడం బాధాకరమ న్నారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టు అకాడమిక్ పోస్టు అని తెలుపు తూ ఆ బాధ్యత కలిగిన వారు ఇయర్ ప్లాన్‌లు, యూనిట్ ప్లాన్లు, యూనిట్ టెస్టులు, కరిక్యులర్, కో కరూ ్కలర్ కృత్యాలను సిద్ధం చేయడానికి ఉపాధ్యా యులకు మార్గం నిర్దేశాలు చేయవల సి ఉంటుందని చెప్పారు. ప్రధానో పాధ్యాయులకు డిప్యూటీ డిఈఓలుగా పదోన్నతి కల్పించడం ద్వారా వారు మాత్రమే న్యాయం చేయగలుగుతారని విశ్లేషిస్తూ ఏపిఇఎస్ 2017 నియమా లలో ఎక్కడ అసిస్టెంట్ డైరెక్టర్లను డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులకు బదిలీ చేసే అవకాశం అందించ బడలేదని అయినా వారికి పూర్తి అదనపు బాధ్యతలు అప్ప గించడం ద్వారా విద్యా వ్యవస్థ అతలాకుతలంగా మార్చబ డుతోందని వివరిం చారు. రాష్ట్రం లో 22 మందికిపైగా అసిస్టెంట్ డైరెక్టర్లు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా పని చేస్తున్నారని తెలిపారు. అక్రమ కస్వ ర్షన్‌లను రద్దు చేసి, రీకాల్ చేయా లని కోరారు. రాష్ట్ర విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లు అక్రమంగా రాజ్య మేలుతున్నారని, అక్రమ పదోన్నతులపై జ్యూడిషియల్ ఎంక్వైరీ, వేసి విచారణ జరిపి అకాడమిక్ పోస్టుల నుంచి వారిని రిలీవ్ చేయాలని, వారి అక్రమ పదోన్నతులు రదు దచేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బిజెపి నాయకులు వెంటనే రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- డిసిసి అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బిజెపి మిత్రపక్షమైన శివసేన పార్టీ వర్గం శాసనసభ్యులు సంజయ్ గైక్వాడ్, ఇతర బిజెపి నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కా ంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు గురువారం అనంపతురం నగరంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి అనంతపురం ఎస్పీకి వినతిపత్రం అందజేసిన డిసిసి అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి లీడర్ మంత్రి రవినీతి సింగ్ బిట్టు శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11 లక్షలు ఇస్తామని బహిరంగ ప్రకటన చేస్తే ఎన్డీయే కూటమి ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ గాంధీపైన దాడి చేస్తుంటే ఎన్డీయే కూటమిలో ఉన్న పార్టీలు నాయకులు మౌనంగా ఉండి పోవడం శోచనీయం. ప్రధానమంత్రి అయిన మోడీ ఎవరైతే అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపి, మంత్రి రవినీత్‌సి ంగ్‌ను శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ను వెంనటే వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ దాదా గాంధీ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే సాయి కుమార్, శంకర్ యాదవ్, ఇమామ్, చరణ్ యాదవ్, నిశాంత్ రెడ్డి, మంజునాథ్, శంకర్ యాదవ్, చరణ్‌యాదవ్, హిమాం, కొండారెడ్డి, శివ ప్రసాద్, మురళీ, శీనా, నాగ రాజు, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న డిసిసి అధ్యక్షులు మధు సూధన్‌రెడ్డి

అమ్మాయిల భద్రత, సోషల్ మీడియా మోసాలపై అవగాహన సదస్సు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అమ్మాయిల భద్రత, సోషల్ మీడియా మోసాలపై పిఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ పి,ఎఐఎస్ఓ, ఆర్ ఎస్‌వైఎఫ్ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నలంద జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్ పద్మజా, త్రీ టౌన్ ఎస్ఐ గోపాల్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమా జంలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే ఆకతాయిలు అమ్మాయిలను వేధి ంచడం చేస్తున్నారన్నారు. అలాంటి ఆకతాయిలను సరైన బుద్ధి చెప్పాలని అమ్మాయిలను వేధిస్తున్న ఆకతాయిని ఎవరైనా చూసినా మనకెందుకులే అనుకోకుండా డయల్ 100కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలం, ఎపిఎస్‌పి జిల్లా అధ్యక్షులు నరసింహా, ఎఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నిరంజన్ యాదవ్, పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రతిభా భారతి, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా నాయకులు నవీన్, మౌనిక, వసంత లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ అడ్వకేట్ పద్మజా

జీ తెలుగు మెగా ఈవెంట్ ముక్కుపుడక మహారాణిమ్రెగా జగద్ధాత్రి

- ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు గుంతకల్లులో

అనంతపురం,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

నిరంతరం వినోద కార్యక్ర మాలతో ప్రేక్షకు లను అలరిస్తున్న జీ తెలుగు బుల్లితెర అభిమా నులకు తమకు ఇష్టమైన నటీనటులను నేరుగా కలిసే అవకాశం కల్పిస్తోంది. జీ తెలుగు ప్రేక్షకులు తమ అభిమాన సీరియల్ తారలను ప్రత్య క్షంగా కలవడమే కాదు, ఇంటికి పిలిచి అతిథ్యం అందించే అరు దైన అవకాశం కల్పిస్తోంది. ఆరం భం నుంచే ఆసక్తికరమైన కథ, ఆకట్టుకునే మలుపులతో కొనసాగుతున్న జీ తెలుగు సీరియల్స్ ముక్కు పుడ క, జగద్ధాత్రి సూర్యకాంతం నటీనటు లతోపాటు ఇతర నటీ నటులు ఈ నెల 21న (శనివారం) మన గుంతకల్లులో నిర్వహించనున్న మెగా ఈవెంట్ ము క్కుపుడక మహారాణి/మె గాజగద్ధాత్రి కార్యక్రమంలో పాల్గొనేందుకు రాబోతు న్నారు. ఇక ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్య వహరించనుండగా, పలువురు జీ తెలుగు నటీనటులు సందడి చేయ నున్నారు.

జీ తెలుగు మెగా ఈవెంట్ ముక్కుపుడక మహారాణిమ్రెగా జగద్ధాత్రి పోస్టర్

పంటలకు ఈ-పంట నమోదు తరువాత ఈకేవైసీ తప్పనిసరి

- మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

పామిడి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రైతులందరూ సాగు చేసిన పంటలకు ఈ-పంట నమోదు చేయించుకున్న తరువాత తమ వేలి ముద్రల ద్వార ఈకేవైసీపీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పేర్కొన్నారు. ఈకేవైసీ చేయించు కుంటేనే ప్రభుత్వం నుండి ప్రయోజనాలు కలుగుతాయని అందువల్ల రైతులందరూ తప్పకుండా ఈకేవైసీ చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర గురువారం 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. మండలంలో ఇప్పటివరకూ 8774 మంది రైతులు 27017 ఎకరాల్లో ఈ- పంట నమోదు చేసుకోగా అందులో 4963 మంది రైతులు మాత్రమే ఈకే వైసీ చేయించుకున్నారని మిగిలిన 3811 మంది రైతులు తమ వేలిముంద్రలు వేయలేదన్నారు. ఈకేవైసీ చేయించుకోని రైతులందరూ సమీప రైతు సేవా కేంద్రాల్లో ఈనెల 23వ తేదిలోపు ఈకేవైసీ చేయించుకోవాలని లీనా వసుంధర కోరారు.

లీనా వసుంధర.

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తులు చేయించండి

- దరఖాస్తు గడువు ఈ నెల 24వ తేది వరకు పొడిగింపు - హెచ్ఎంలకు డీఈఓ, ఏసి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఈ ఏడాది డిసెంబర్ 8వ తేదిన జరగనున్నజాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేలా హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలని డిఈఓ బి.వరల క్ష్మి, ఏసి గోవిందనాయక్ గురు వారం ఒక ప్రకటనలో ఆదేశిం చారు. ఆ గస్టు 5వ తేది నుంచి ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్‌లో దరఖాస్తు అందుబాటులో ఉందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది దరఖాస్తులు చాలా తక్కువగా రావడం వలన దరఖాస్తుల సంఖ్యను పెంచాసలి ఉద్దేశ్యంతో ప్రభుత్వం దరఖాస్తు గడువును ఈనెల 24వ తేది వరకు పొడిగించిదన్నారు. ప్రింటెడ్ నామినల్ రోల్, ఒరిజినల్ ఎస్‌బిఐ కలెక్టర్ రసీదును సంబంధిత లేదా అనంతపురంలో కమలానగర్‌లో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 27వ తేదిలోపు అందజేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ, కుటుంబ సంవత్సరాదాయం రూ.3.50 లక్షలలోపు ఉన్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష రాయడానికి అర్హులన్నారు.

దరఖాస్తు నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్‌కార్డులో ఉన్న విధంగానే విద్యార్థి పేరు, పుట్టిన తేది, తండ్రి పేరు నమోదు చేయాలన్నారు. దరఖాస్తు చేయడానికి ఎలాంటి దృవపత్రాలు అవసరం లేదని, పరీక్ష రాసే సమయానికి అన్ని దృవపత్రాలు సిద్ధం చేసుకో వాలన్నారు. పరీక్ష రుసుము, ఓబి, బిసి విద్యార్థులకు 100, యస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50లను ఈ నెల పదో తేది నుండి పరీక్ష రుసమును ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఇవ్వబడిన ఎస్‌బిఐ కలెక్ట్ లింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. పూర్తి వివరాల కోసం ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్ సైట్‌లో గానీ, లేదా అనంపతురంలో కమలానగర్‌లో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో తెలుసుకోవాలన్నారు.

నేడు ఎల్.కె.పిలో సీతారాం ఏచూరి సంతాప సభ

అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త: సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సం తాప సభ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎల్‌కెపిలో జరు గుతుందిని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూ పాల్ తెలిపారు .ఈ సంతాప సభలో వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొ ని ఏచూరికి నివాళి అర్పిస్తారని తెలిపారు. తెలుగు దేశం నుండి ఏఎల్‌ఏలు కాల్వ శ్రీనివాసులు,దగ్గుబాటి ప్రసాద్, వైసీపీ నుండి మాజీ ఎంఎల్‌ఏలు అనంత వెంకటరామి రెడ్డి,వై.విశ్వేశ్వర రెడ్డి,కాంగ్రెస్ నుండి డాక్టర్ శైలజా నాథ్,మేయర్ వసీం, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, న్యూడెమోక్రసి ఇండ్ల ప్రభాక ర్‌రెడ్డి,ఎంఎల్ పార్టీ చంద్రశేఖర్, ఎస్‌యుసిఈ రాఘవేంద్ర పాల్గొంటారు. జిల్లాలోని మేధావులు,రచయితలు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని సం తాపం తెలుపుతారు.సీతారాం ఏచురి సంతాప సభను జయప్రదం చేయాలని వి.రాంభూపాల్ కోరారు.

రేపు ఉచిత గుండె వైద్య శిబిరం

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వాల్మీకి కళ్యాణమండపం వద్ద శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆద్వర్యంలో రేపు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ కిరణ్‌కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఈ వైద్య శిబిరం కిమ్స్ ఆసుపత్రి వైద్యులచే నిర్వహించబడును, ఇందులో ఈ శిబిరం నందు ఉచితంగ జి.ఆర్.బి.యస్,బి.పి,ఇ.సి.జి,2డి ఎకో చేయబడునువాటి తోపాటు గుండె,ఛాతి నొప్పి.గుండె దడ,ఛాతిలో బరువు ఉండట,ఆయాసం,కళ్ళు తిరగడం,నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం,గండెలో మంట కలుగ డం, కాళ్ళ వాపురావడం,చమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారు ఎవరైనా ఈ వైద్యశిబిరంలో వైద్యులను సంప్రదించాలన్నారు.తెలిపారు.

ఒకరికి జీవిత ఖైదు.. ఏడుగురికి చెరో 7 సంవత్సరాల జైలు శిక్ష

మొదటిపేజి తరువాయి... బ్యాంకు నుంచి విత్‌డ్రా చేయించారు. ఈ విషయం ఎక్కడ బయట పడుతుందనే ఉద్దేశ్యంతో ఫిర్యాదు తమ్ముడు విజయ్‌మోహన్‌ను డిసెంబర్ 25, 2015న గొంతు నులిమి చంపి, నీటి కాలువలో పడేసినట్లు భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు 2015 డిసెంబర్ 31న అప్పటి పామిడి యుపిఎస్ సిఐఆర్ రవి శంకర్‌రెడ్డి కేసు సిఆర్ నెంబర్ 196/2015 యు/ఎస్, 346 365, 384, 302, 201 ఆర్/డబ్లూ ్ య 34ఐపిఎస్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం 4వ సెషన్స్ జడ్జి ఫర్ మహిళా ట్రైల్స్ కేసెస్ కోర్టు అనంతపురంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో జడ్జి శోభారాణి 13 మంది సాక్షులను విచారించి నేరం రుజువు అయినందున గురువారం నింధితులకు పై విధంగా శిక్షలు వేస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసును పిపి స్పజన ్ప రాసిక్యూషన్ తరుపున వాదించారు. అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పామిడి యుపిఎస్ సిఐ కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ ఆర్ ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై ఎస్.శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుళ్లు సౌరెడ్డి, లక్ష్మినారాయణ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నింధితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషిచేశారు. అప్పటి దర్యాప్తు అధికారి ఆర్.రవిశంకర్‌రెడ్డి సహా పిపి, పోలీసు అధికారులు, కోర్టు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

పామిడి గుప్తాకాలనీలో కలుషిత నీరు సరఫరా

- రోగాలు ప్రభలే ప్రమాదం.. ఆందోళనలో ప్రజలు

పామిడి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని గుప్తాకాలనీలో నీరు కలుషితమై కంపుగొడుతూ పైప్‌లైన్ ద్వార త్రాగునీరు సరఫరా అవుతుండటంతో ప్రజలకు అష్టకష్టాలు తప్పటం లేదు. త్రాగునీటి సరఫరాకు సంబందించి ట్యాంకులు శుభ్రం చేయకపోవటం,. పైప్‌లైన్ లీకేజీలే కలుషిత నీరు సరఫరాకు ప్రధాన కారణం అన్నది పలువురి వాధన. కలుషిత నీటితో రోగాలు ప్రభలే ప్రమాదముందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కలుషితమై కంపుగొడుతన్న త్రాగునీరు సరఫరా అవుతండటంతో పలువురు జ్వరం, కీళ్ళు, ఒళ్ళు నొప్పులతో సతమ తమ వుతన్నట్టు సమాచారం. ఒకవైపు డ్రైనేజీ కాలువల నుండి తీవ్రధు ర్గంధం వెదజల్లుతూ దోమలు విజృంబి. స్తుండటం మరోవైపు కలుషితమై కంపుగొ డుతున్న త్రాగునీరు సరఫరా అవుతుండటం మమ్మల్ని ఎంతగానో కలచివే స్తుందని వాపోతున్నారు.

ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి గుప్తా కాలనీ ప్రాంతాన్ని సందర్శించి డ్రైనేజీ కాలువను శుభ్రం చేయిస్తూ దోమ ల నివారణకు చర్యలు చేపట్టి త్రాగునీటి సరఫరాకు సంబందించి ట్యాంకులు, పైప్‌లైన్‌ను పరిశీలిస్తూ ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించి మరమ్మ త్తు లు చేయించాల్సిన అవసరం ఎంతైనావుందని కాలనీ వాసులు కోరుతున్నారు.

నిరుపేదలకు అందని ద్రాక్షాగా ప్రభుత్వ వైద్యం..? ప్రభుత్వ వైద్యం నిరుపేదలకు అందని ద్రాక్షాగా మారిందా.. అన్న అనుమానాలు రేకెతుతున్నాయి. పట్టణంలోని అనేక ప్రాంతాల్లో పలుచోట్ల ప్రజలు జ్వరం, కీళ్ళు, ఒళ్ళు నొప్పులు, డయేరియాతో సతమతమవుతూ ప్రైవేట్ ఆసు పత్రు లను ఆశ్రయిస్తూ వైద్యసేవలను పొందుతున్నట్లు తెలుస్తోంది. ఆయా ప్రంతాల్లో ఎప్పటికప్పుడు పర్య టిస్తూ ఆరోగ్య సేవలను అందించాల్సిన ఆరోగ్య కార్యకర్తలు అటువైపు కన్నెత్తి చూడకపోగా చుట్టపుచూపుగా రాకపో కలను సాగిస్తున్నారన్న విమర్శ లున్నాయి. గతంలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ గ్రా మాలు, పట్టణ ప్రాంతాల్లో పర్యటించి రోగాలు ఎలా ప్రభలుతాయి.. వాటి లక్షణా లను వివరి స్తూ ప్రజల్లో అవగాహణ కల్పిస్తున్న ఆరోగ్య శాఖ అధికారులు ప్రస్తుతం ఆధిశగా చర్యలు చేపట్టకపోవటంతో వారి అడ్రస్ కను మరుగైందని చెప్పకనే చెప్పవచ్చు ఎందుకంటే పట్టణ లో వివిధ ప్రాం తాల్లో ప్రజలు జ్వరం, కీళ్ళు, ఒళ్ళు నొప్పులు ఇబ్బందులు ఎదుర్కొంటుండటమే అందుకు నిదర్శనం అన్నది పలు వురి వాధన. ఇప్పటికైనా ఆయాశా ఖల అధికా రులు పట్ట ణంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ డ్రైనేజీ, దోమల నివార ణకు చర్య లు చేపడుతూ డ్రైనేజీ కాలువల్లో వెళ్ళిన పైప్‌లైన్‌ను పరిశీలించి ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించి మరమ్మత్తులు చేయిస్తూ స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేస్తూ జ్వరం, కీళ్ళు, ఒళ్ళు నొప్పులతో సమతమం అవుతున్న వారిని గుర్తించటానికి ఇంటింటి సర్వేను చేపట్టి వైద్య సేవలను అందిస్తూ ప్రజారోగ్యాలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



పైప్‌లైన్ ద్వార కలుషితమై కంపుగొడుతూ సరఫరా అయిన త్రాగునీరు

మండల వ్యాప్తంగా నెలకొన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

- ఎంపిపి యోగేశ్వరి

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల వ్యాప్తగా నెలకొన్న రెవెన్యూ, భూ సమస్యలను పరిష్కరించాలని ఎంపిపి యోగేశ్వరి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి యోగేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖరీఫ్ కాలంలో పంట సాగు చేసుకునే రైతులు పంట నమోదు చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు గ్రామాల్లో రీ సర్వే చేసిన ప్రాంతాల్లో భూములు కనిపించడం లేదని వారు భూమి సాగుచేసినా ప్రస్తుతం పంట నమోదుకు అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇందుకు స్పందించి డిటి రామకృష్ణ మాట్లా డుతూ.. త్వరలోనే రాష్ట్రప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, రీ సర్వే వల్ల ఏర్పడ్డ సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సిడి పిఓ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ.. మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలకు, మరుగుదొడ్ల నిర్మాణానికి నీటి సౌకర్యం ఏర్పాటుకు నిధులు మంజూరు అయినట్లు త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపా రు. అనంతరం మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 23వ తేదిలోపు మండల వ్యాప్తంగా పంటలు సాగు చేసిన రైతులం దరూ పంట నమోదు చేయించుకుని ఇకవైసి చేయించుకోవాలని అందు వల్ల ప్రభుత్వం అందించే సబ్సిడి, సంక్షేమ పథకాలు అందు తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, వైస్ ఎంపిపి విజయ, హార్టికల్చర్ శైలజా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, ఎంఈఓ నరసింహరాజు, సిహెచ్ ఓ అశ్వర్థామ, సూప ర్‌వైజర్లు ధనలక్ష్మి, వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్ సత్యనారాయణ, పంచా యితీ కార్యదర్శిలు, గ్రామ సర్పంచులు గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ, శింగనమల సర్పంచు నాగమునెమ్మ, సోదనపల్లి గోపాల్‌రెడ్డి, పెరవలి మారుతి, ఎంపిటిసిలు హాజరయ్యారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

హాజరైన ప్రజా ప్రతినిధులు అధికారులు

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం - డియంహెచ్ఓ డా.ఇబి.దేవి

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన జిల్లాలో ఉన్న అన్ని స్థాయిల అల్ట్రా సౌండ్ స్కాన్ సెంటర్ (యుఎస్‌జి) గైనకాలజిస్టులు అండ్ రేడియాలజిస్టుల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రికి, జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ,జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రయిడ్ అథారిటీ, డివిజనల్ స్థాయి మల్టీ మెంబర్ ఆఫ్ ఆపరేటర్ అథారిటీ అడ్వైజరీ కమిటీ మెంబర్స్ అనంతపురం, గుంతకల్లు అండ్ క ళ్యాణదుర్గం వారికి జిల్లాలోని ఆరోగ్య విద్యా బోధనలకు అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్‌లో పిసి అండ్ పిఎన్డ్‌ఇటి చట్టం అమలుపై అవగాహన కార్యక్రమం పిపిటి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఓరియెంటేషన్‌కార్యక్రమం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఇబి దేవి మాట్లాడుతూ.. ఏ స్కాన్ సెంటర్ డాక్టర్ కూడా గర్భిణీస్త్రీ స్కానింగ్‌కు వచ్చినప్పుడు లింగ నిర్ధారణ చేయకూ డదని, పిసిపియన్‌డిటి చట్టంప్ర కారం నడుచు కోవాల

శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దు

- రూరల్ నూతన డిఎస్పీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

- ఎమ్మెల్యే సునీతతో డిఎస్పీ వెంకటేశ్వర్లు మర్యాద పూర్వక భేటి

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని రూరల్ నూతన డిఎస్పీ వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ డిఎస్పీ టి.వెంకటేశ్వర్లు కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పరిటాల సునీతతో ఆమె క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. అనంతపురం రూరల్ తోపాటు రాప్తాడు, ఆత్మకూరు ప్రాంతాల్లో సమస్యల గురించి చర్చించారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన పరిణామాలు, టిడిపి నేతల్ని ఇబ్బందులు పెట్టిన తీరు గురించిప్రస్తావించారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలే తమకు ముఖ్యమని, పార్టీలకు అతీతంగా పని చేయాలని సూచించారు. తమ వైపు నుంచి ఎలాంటి ఒత్తిళ్లు ఉండవన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం అందేలా చూడాలని డిఎస్పీకి సూచించారు.

డిఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

- కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సాగునీటి సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశం అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని జిల్లాలో అందరికంటే 10 రోజుల ముందుగా హెచ్ఎల్‌సి కెనాల్‌కు నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈనెల 23న హెచ్ఎల్‌సి కాలువకు నీటిని విడుదలచేస్తామని,మనకు దసరా పండుగ ముందగా వచ్చినట్లేనని ఆమెపేర్కొ న్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 130 రోజులు నీటి సరఫరా ఉంటుందన్నారు. గతంలో ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి ఉండేదని ఇప్పుడు అలా లేకుండా హెచ్ఎల్‌సి కాలువకు నీటి సరఫరా ఒకే విధంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం డ్యాం గేట్లకు గ్రీసు కూడా పెట్ట లేదని ఆమె విమర్శించారు. నెల రోజుల నుంచి శింగనమల నియోజకవర్గంలోని సీనియర్ నాయకులతో కలిసి పలు మార్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించాం. ఈ రోజు సరిగిన ఐఏబి సమావేశంలో ఉమ్మడి జిల్లా మం త్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్‌యాద్, నీటి విడుదలకు సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రతి ఎకరాకు.. ప్రతి చెరువుకు.. నీరు అందివ్వాల్సిందే

- సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు - ఐఏబి సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు, ప్రతి చెరువు నీరు అందించాల్సి ందేనని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరే ట్‌లోని రెవెన్యూ భవనంలో జరిగిన సాగునీటి సలహా మండలి సమావే శంలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్,జిల్లా ఎస్పీ జగదీష్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ జిల్లాలోని ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. నియో జకవర్గంలో డ్యాం ఉన్న నీటిని కేటాయించడం లేదని గతంలో జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు హామీ ఇచ్చారని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్య దారుణ ంగా ఉందని రైతులు ధైర్యంగా పంటలు వేసుకునే పరిస్థితి కూడా కనిపించడం లేదని, సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు 130 రోజులు నీరు కావాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రాష్ట్ర మంత్రులను, జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఐఏబి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

హెచ్ఎల్‌సి నీటి విడుదల తేదీలు ఇవే

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని రెవెన్యూ భవన్‌లో గురువారం జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశంలో నీటి కేటాయింపులు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది హెచ్ఎల్‌సి కెనాల్‌కు కేటాయించిన 26.368 టీఎంసీల నీటిలో మొదటి ప్రాధాన్యతగా 10 టీఎంసీల త్రాగునీటి అవసరాలకు కేటాయించారు. మిగిలిన 16.368 టీఎంసీల నీటిని సాగునీటి అవసరాలకు కేటాయించారు. వివిధ బ్రాంచ్ కేటాయించిన నీటి వివరాలు ఇలా ఉన్నాయి. తుంగభద్ర జలాశయానికి జులై 7న విడుదలచేయగా, పెన్నా అహోబిళం సమతుల జయలాశయం (పిఏబిఆర్)కు జులై 28న నీటిని విడుదల చేయగా, మధ్య పెన్నార్ జలాశయం (ఎంపిఆర్)కు 30న నీటిని విడుదలచేయగా, హై లెవెల్ మెయిన్ కెనాల్ (హెచ్ఎల్ఎంసి)కి, గుంతకల్లు ఉపకాలువ (జిబిసి)కి ఆగస్టు 10న విడుదల చేశారు. మద్యపెన్నార్ ఉత్తర కాలువ (ఎంపిఎస్‌సి)కి అక్టోబర్ 1న, మధ్యపెన్నార్ దక్షిణ కాలువ (ఎంపిఎస్‌సికి) 23న, తాడిపత్రి ఉప కాలువ (టిబిసి)కి నవంబర్ 1న చిత్రావతి సమతుల జలాశయం (సిబిఆర్)కి నవంబర్ 1న, పిఏబిఆర్ కుడి కాలువకి డిసెంబర్ 1వ తేదిన నీటిని విడుదల చేసేందుకు ప్రతిపాదించి ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజినీర్ కె.నాగరాజు, కన్వీనర్, హెచ్ఎల్‌సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశీనాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్‌రెడ్డి, ఆర్డిఓలు వసంత బాబు, రాణి సుస్మిత, శ్రీనివాసులురెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష్, ఆయా శాఖల ఈఈలు, డీఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు పనుల నిర్మాణానికి సహకరించాలి

- జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

జిల్లాలోనే కరువుకు కాణాచి అయిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యవసాయికంగా ఎంతో వెనుకబడి ఉందని, సాగునీటి వనరులు లేక భూములను బీడుగా ఉంచుకుంటున్నారని, పొట్ట కూటి కోసం రైతులు, రైతు కూలీలు నగరాలకు వలసలు వెళుతున్నారని, కళ్యాణదుర్గం-రాయదుర్గం కరువుకు శాశ్వత పరిష్కారంగా గత టిడిపి పాలనలో సాక్షాత్తూ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా 2018లో గరుడాపురం వద్ద భూమి పూజ చేసి, కాలువల నిర్మాణ పనులను ప్రారంభించిన పథకాన్ని కొనసాగించి పూర్తి చేసేందుకు సహకరించాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విజ్ఞప్తి చేసారు. గురువారం అనంతపురం కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో బిటిపి -కుందుర్పి బ్రాంచ్ కెనాలు పనులపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గళం విప్పారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీడి పల్లి రిజర్వాయరు నుండి ఎత్తిపోతల ద్వారా బిటిపికి రెండు టిఎంటిసిలను నింపడంతో పాటు, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని గరుడాపురం గ్రామం వద్ద నుండి గ్రావిటీ ద్వారా 114 చెరువులకు సాగునీరు నింపడానికి ఈ పథకం నిర్దేశించిందని, అయితే 2019 లో అధికారంలోకి వచ్చి న వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించు కోకపోవడంతో అర్థాంతంగా అగి పోయినట్లు అవేదన వ్యక్తం చేసారు. అయితే ఇప్పటికే కాలువల నిర్మాణం కోసం భూములిచ్చిన రైతా ంగానికి పెండింగ్‌లో ఉన్న భూ నష్ట పరిహారం చెల్లింపులు పూర్తి చేసి, కాలువ పనుల నిర్మాణాలకు సహకరించాలని అయన అభ్యర్థిం చారు. ఎన్నికల ప్రచారంలో కళ్యాణదుర్గం ప్రజలకు రెండేళ్లలో కాలువల పనులు పూర్తి చేసి, చెరువులకు సాగు నీరు అందిస్తామని ఇచ్చిన హామీని నెర వేర్చేందుకు కూడా సహకరించాలని అభ్యర్థించారు. ఈ పథకం పూర్తి అయితే కళ్యాణదుర్గంతో పాటు రాయదు ర్గం ప్రాంతంలో కూడా కరువుకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. వలసలు వెళ్లిన రైతులు, రైతు కూలీలు గ్రామాలకు తిరిగి వచ్చి సొంత ఊళ్లలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పనులు చేసుకుంటూ కరువు నుండి విముక్తి చెందేందుకు ఈ ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదిక పూర్తి చేసేందుకు సహకరించాలని అభ్యర్థించారు.

ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

ఆంధ్ర ఆటగాళ్ల దూకుడు

- అర్ధ సెంచరీలు చేసిన శ్రీకర్ భరత్,రిక్కీ భుయ్ - శాశ్వత్ రావత్ సూపర్ సెంచరీ - ఇండియా ఏ 224/7 - సంజు శామ్‌సన్ మెరుపులు- ఇండియా డీ 305/5 - శ్రేయస్ అయ్యర్ డకౌట్ - ఇండియా బీతో మ్యాచ్

అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త: దులీప్‌ట్రోఫీలో భాగంగా అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఆఖరు రౌండ్‌కు సంభందించి గురువారం ఇండియా ఏ,సీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఏ జట్టు ఆటగాడు శాశ్వత్ రావత్ సూపర్ సెంచరీతో ఆదరగొట్టాడు.ఇండియా బీ,డీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు ఆటగాడు సంజు శామ్‌సన్ మెరిశాడు.ఇతనికి తోడుగా ఆంధ్ర ఆటగాళ్లు శ్రీకర్ భరత్,రిక్కీ భుయ్‌లు అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నారు.దీంతో డీ జట్టు భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది.ఇండియా డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ మరోసారి డకౌట్ అయ్యారు.

సెంచరీతో కదంతొక్కిన రావత్ : ఇండియా ఏ 224/7 : ఇండియా ఏ,సీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు టాస గెలచి ఫీల్డింగ్ ఎంచుకుంది.ఇండియా సీ జట్టు బౌలర్ల దాటికి ఇండియా ఏ జట్టు 36 పరుగులకే ఐదు కీలకమైన వికెట్లు కోల్పోయింది.ప్రతమ్ సింగ్ 6,కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 6,తిలక్ వర్మ 5,రియాన్ పరాగ్ 2,కుమార్ కుషగ్ర డకౌంట్ అయ్యారు.ఈ దశలో శశ్వత్ రావత్,సామ్స్ ములానీ వికెట్ పడకుండా బాధ్య తాయుతంగా ఆడారు.జట్టు స్కోరు 123 పరుగుల వద్ద సామ్స్ ములానీ 44(5 ఫోర్లు ఒక సిక్స్)పరుగుల వద్ద ఆరో వికెట్ రూపంలో ఔటయ్యాడు.ఈ దశలో శాశ్వత్ రావత్ దూకుడు పెంచాడు.ఈ క్రమంలో సెంచరీ సాధించాడు.ఆటముగిసే సమయానికి శాశ్వత్ రావత్ 235 బంతుల్లో 15 ఫోర్ల సహాయంతో 122 పరుగులతో అజేయంగా నిలచాడు. ఆవేష్ ఖాన్ 16 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు.ఇండియా సీ జట్టు బౌలర్లలో అన్షుల్ కాంబోజ్ 3 వికెట్లు,విజయ్ కుమార్ వైశాక్ 2 వికెట్లు తీసుకున్నారు.

ఇండియా డీ 306/5 : టాస్ గెలచిన ఇండియా బీ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.దీంతో ఇండియా డీ జట్టు తోలుత బ్యాటింగ్ చేసింది.77 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 306 పరుగులు చేసింది.జట్టులో ఓపనర్లు దేవదత్ పడిక్కిల్,శ్రీకర్ భరత్‌లు అర్ధ సెంచరీలు చేశారు.మొదటి వికెట్‌కు వీరు 105 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొ ల్పా రు.50 పరుగులు చేసిన పడిక్కిల్‌ను నవదీప్ సైనీ పెవిలియన్‌కు పంపా డు. మరో ఓపెనర్ శ్రీకర్ భరత్ 105 బంతులు ఎదుర్కోని 9 ఫోర్ల సహాయంతో 52 పరుగులు చేశాడు.వన్‌డౌన్‌లో వచ్చిన ఆంధ్ర ఆటగాడు రీక్కి భుయ్ 87 బంతుల్లో 9 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశాడు.కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ మరోసారి డకౌట్ అయ్యాడు.ఈ దశలో క్రీజ్‌లోకి వచ్చిన సంజు శామ్‌సన్ మెరుపులు మెరిపించాడు.అవకాశం దొరికినప్పుడు బంతిని సిక్కర్,బౌదరిగా మలిచాడు.83 బంతుల్లో 10 ఫోర్లు,3 సిక్సర్ల సహాయంతో 89 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్నాడు.మరో బ్యాట్స్‌మెన్ సరాన్స్ జైన్ 26 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు.బీ జట్టు బౌలర్లలో రాహుల్ చాహర్ 3 వికెట్లు పడగోట్టాడు.ముకేష్ కుమార్,నవదీప్‌శౌనీ చెరో వికెట్ తీసుకున్నారు.

తహశీల్దార్ కార్యాలయం భవనాలు మరో 500 ఏళ్లైనా చెక్కుచెదరవు..!

-సైన్సును దృష్టిలో పెట్టుకొనే నాడు భవనాలను అద్భుతంగా నిర్మించారు - ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులకు ఇలాంటి భవనాలు అవసరం - రోడ్లు, భవనాలశాఖ జాయింట్ స్టేట్ ఆర్కిటెక్ట్ కె.నవీన్ కనిథి - ఉరవకొండలో 1910లో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం పరిశీలన

ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఉరవకొండ పాత తహశీల్దార్ కార్యాలయ భవనాలు మరో 500 సంవత్సరాలు గడిచినా చెక్కు చెదరకుండా ఇలాగే ఉంటాయని అంత అద్భుతంగా భవనాలను నాడు నిర్మించారని ఆర్ అండ్‌బీ జాయింట్ స్టేట్ అర్కిటెక్ట్ కె.నవీన్ కనిథి అన్నారు. గురువారం ఆయన ఉరవకొండ పట్టణం చేరుకొని 1910లో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయ భవనాలను ఆయన పరిశీలి ంచారు. కార్యాలయ భవనాల ప్రతి కట్టడాలను క్షుణ్ణంగా పరిశీ లించిన ఆయన వాటిని ఫోటోలు, వీడియోలు తీయించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ జాయింట్ స్టేట్ అర్కిటెక్ట్ కె.నవీన్ కనిథి తనను కలిసిన విలేఖ రులతో మాట్లాడుతూ ఇప్పటికే తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం జరిగిన 114 సంవత్సరాలు అయిందని అయినా చెక్కుచెదరలేదని నాడు సైన్సును దృష్టిలో పెట్టుకొని భవనాలను నిర్మిం చారన్నారు. ఈ భవనాల్లో గాలి, వెలుతురు బాగా వచ్చేలా నిరించారని ఏసీలు లేకపోయినా భయట ఎంత ఎండ ఉన్నా ఈ భవనాలు కూల్‌గా ఉంటాయని ఇప్పుడున్న వాతావరణానికి ఇలాంటి భవనాలు చాలా అవసరమన్నారు. ఇలాంటి భవనాలపై పూర్తిగా అధ్యయనం చేస్తున్నామని ప్రభుత్వ భవనాలను ఈ తరహాలో నిర్మిస్తే చాలా కాలం వినియోగంగా ఉంటాయి కాబట్టి ఇలాంటి భవనాల అవసరంపై ప్రభుత్వానికి తగిన సూచనలు చేయడం జరుగుతుందనా న్నారు. ఉరవకొండ పాత తహశీల్దార్ కార్యాలయ భవనంలో చిన్న చిన్న మరమ్మతులు, కరెంటు వైరింగ్‌లో కొన్ని మార్పులు చేస్తే బాగుంటుందన్నారు. ఎంత పెద్ద వర్షం కురిసినా చుక్కనీరు లోపలి రాకుండా కట్టడంలోనే డ్రైన్ వ్యవస్థను నాడే అభివృద్ధి చేశారని, నాడు వినియోగించిన కలపకు వేసిన రంగులు నేటిని చెక్కుచెదరలేదన్నారు. ఇలా ంటి భవనాలను కాపాడు కోవాలన్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఆర్ఐ టి.రామకృష్ణ, వీఆర్ఓలు తదితరులు ఉన్నారు.

1910లో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఆర్ అండ్‌బీ జాయింట్ స్టేట్ ఆర్కిటెక్ట్ కె.నవీన్ కనిథి

కార్యాలయ పైకప్పును పరిశీలిస్తున్న దృశ్యం

90% సబ్సిడీ బిందుసేద్య పరికరాల పంపిణీని పునరుద్ధరిస్తాం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

తమ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులకు 90% సబ్సిడీతో అందించే బిందు, తుంపర సేద్యం పరికరాల పంపిణీ పథకాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి తెలియజేశారు. గురువారం కొత్తచెరువు, బుక్కపట్నం మండల కేంద్రాల్లో 80 % రాయితీతో ప్రత్యామ్నాయవిత్తన పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావులు ముఖ్యఅతిథులుగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొత్తచెరువుమండలంలో 750 క్వింటాళ్ళ ఉలవలు మంజూరుకాగా, 80% రాయితీతో పంపిణీ చేయనున్నామని, సుమారు 7500 ఎకరాల్లో 3500 మంది రైతులు సాగుచేసేలా అంచనా వేశామన్నారు. ఒక్కోక్క రైతుకు 10 కెజీల చొప్పున ఉలవలు అందించడం జరుగుతుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే రైతులకు యేడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందజేయనున్నట్లు తెలియజేశారు. రైతులు తాము సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ కెవైసి చేసుకోవాలని తద్వారా పంట నష్టపోతే ఇన్సూరెన్స్ పొందే అవకాశం ఉంటుందని జిల్లావ్యవసాయాధికారి సుబ్బారావు తెలియజేశారు. జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా లక్ష ఎకరాలకు గాను 53 వేల ఎకరాలే సాగు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ స్వయం ప్రభ, తహశీల్దార్, ఎంపిడిఓ బారన్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారి నటరాజ్, టిడిపి నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, మాణిక్యం బాబా, మండలకన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు,జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, టిడిపి నాయకులు లక్ష్మినారాయణ, గాజుల చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నంలో... మండల కేంద్రమైన బుక్కపట్నంలో రైతు సేవా కేంద్రం నందు 80% సబ్సిడీతో ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలానికి 680 క్వింటాళ్ళ ఉలవలు మంజూరయ్యాయని, సుమారు 8371 ఎకరాల్లో 6 వేల మంది రైతులు వీటిని సాగు చేసేలా అంచనా వేసినట్లు వ్యవసాయాధికారులు తెలియజేశారు. అలాగే బుక్కపట్నంలోని మారాల రిజర్వాయర్‌ను కృష్ణాజలాలతో నింపి రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వర్షాభావప్రాంతమైన జిల్లాలో బెట్టను తట్టుకునే వంగడాలను తీసుకువచ్చేలా వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం దృష్టికి తీసుకెళ్ళి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులకు సూచించారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, రైతుల బ్యాంకు రుణాలకు ప్రభుత్వమే వడ్డీ ప్రీమియంచెల్లించేలా చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం అతిత్వరలో రైతులకు యేడాది రూ.20 వేల పెట్టుబడి సాయం అందించనున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎడిఎం స్వయం ప్రభ, ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల వ్యవసాయాధికారి సతీష్‌బాబు, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్లిరెడ్డి, సయ్యద్ బాషా, వెంకటసుబ్బారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రైతులకు ఉలవలు పంపిణీచేస్తున్న దృశ్యం

బుక్కపట్నం మండల కేంద్రంలో ఉలవలను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

రాప్తాడుకు సాగునీరు తాగునీరు ఇవ్వండి

- జిల్లా కలెక్టర్, ఐఏబి చైర్మన్‌కు పరిటాలసునీత విజ్ఞప్తి

అనంతపురం,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గానికి హెచ్ఎల్‌సి, హంద్రీనీవా నుంచి వీలైనంత ఎక్కువ సాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్, ఐఏబి చైర్మన్ వినోద్ కుమార్‌కు ఎమ్మెల్యేపరిటాల సునీత విజ్ఞప్తిచేశారు. గురువారం అనంతపురంజిల్లా కలెక్టరేట్‌లోజరిగిన సాగునీటి సలహా మండలి (ఐఏబి) సమావేశానికి ఆమె అనివార్య కారణాల వల్ల గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆమె ఐఏబి చైర్మన్‌కు లేఖ ద్వారా నియోజకవర్గంలో నెలకొన్న సాగు, తాగునీటి సమస్యల్ని వివరించారు. పిఏబిఆర్, హంద్రీనీవా మీద ఆధారపడి మాత్రమే రాప్తాడు నియోజకవర్గానికి తాగు,సాగునీరు అందుతోందన్నారు. కానీ పిఏబిఆర్ కుడి కాలువ నుంచి గత కొన్నేళ్లుగ్ఆ మాకు రావాల్సిన నీరు రాలేదన్నారు. దీని వల్లన రైతులు చాలా నష్టపోయారన్నారు. ఈ సారైనా నీటిని కేటాయించాలని వన్నవించారు.

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్,

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ కెనాల్స్, మెయిన్ కెనాల్స్, ప్రధాన కాలువలైన యాడికి, పెద్దవడుగూరు, చాగల్లు కాలువల్లో పూడికతీత, కంప చెట్లు తొలగించాలని, సుబ్బరాయసాగర్, ముచ్చుకోట రిజర్వాయర్‌ను త్వరితగతిన నింపాలని, సౌత్‌కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే కోరారు.

సాగునీటి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

ఓబిసి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపి అంబికాలక్ష్మినారాయణ

అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

న్యూ ఢిల్లీ పార్లమెంట్ అన్నెక్స్ బిల్డింగ్‌లో జరిగిన ఓబిసి కమిటీ సమావే శంలో పాల్గొన్న ఓబిసి కమిటీ సభ్యులు, ఎంపి అంబికా లక్ష్మినారాయణ, దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఓబిసిలకు ఆర్థికంగా, విద్యా, సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని ముఖ్యంగా యువతకు ఉద్యోగ, విద్యా రంగాలలో పూర్తిస్థాయి రిజర్వేషన్ అమలు పరచాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సోషల్ జస్టిస్, డిఫెన్స్ అధికారులను కోరారు.

న్యూ ఢిల్లీ పార్లమెంట్ అన్నెక్స్ బిల్డింగ్‌లో జరిగిన ఓబిసి కమిటీ సమావేశంలో ఎంపి అంబికా

ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన నూతన కమిషనర్ నాగరాజు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి సమస్యలు రాకుండా పని చేయాలని నూతన కమిషనర్‌నాగరాజుకు ఎ మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. కమిషనర్‌గా బా ధ్యతలు చేపట్టిన నాగరాజు గురువారం ఎమ్మెల్యే దగ్గుపా టిని మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా నగరంలోని పలు సమస్యలగురించిచర్చించారు. నగరంలో ఎక్కడా పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల మీద ప్రతిరోజు పర్యవేక్షణ ఉండాలన్నారు. ముఖ్యంగా ఎలాంటి విమర్శలకు, వివాదాలకు తావు లేకుండా పని చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనర్ నాగరాజు

జనాభా పెరిగింది.. తాగునీటి అవసరాలు పెరిగాయి

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్